క్లుప్తంగా

పొగాకు అత్యధిక ధర రూ.271

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి శుక్రవారం అనకర్లపూడి, ముప్పరాజుపాలెం, పెరిదేపి, మిట్టపాలెం గ్రామాల రైతులు 1216 బేళ్లు తీసుకురాగా 1136 కొనుగోలయ్యాయి. వివిధ కారణాలతో 58 పొగాకు బేళ్లను వ్యాపారులు తిరస్కరించారు. పొగాకు అత్యధిక ధర కేజీ రూ. 271, అత్యల్ప ధర రూ.150, సరాసరి ధర రూ.260.39 పలికిందని వేలం కేంద్రం అధికారి ఎస్.రామారావు తెలిపారు.

పొగాకు ధర రూ. 273

కందుకూరు: పొగాకు వేలంలో భాగంగా శుక్రవారం కందుకూరు వేలం కేంద్రాల్లో కేజీ పొగాకు అత్యధికంగా రూ. 273లు పలికింది. కందుకూరు-1 పొగాకు వేలం కేంద్రంలో 1064 బేళ్లను వేలానికి ఉంచగా 944 బేళ్లు, కందుకూరు-2 వేలం కేంద్రంలో 854 బేళ్లను వేలానికి ఉంచగా 790 బేళ్లు అమ్ముడుపోయాయి. ఒకటో వేలం కేంద్రంలో కేజీ పొగాకు అత్యధికంగా రూ 270 పలకగా, రెండో వేలం కేంద్రంలో రూ. 273 పలికింది.

ఐద్వా బస్సు యాత్ర జయప్రదం చేయండి


ఐద్వా బస్సుయాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఐద్వా నాయకులు

పామూరు: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో చేపట్టిన బస్ యాత్రను జయప్రదం చేయాలని మండల ఐద్వా నాయకులు బత్తుల పరిమళాదేవి, షేక్ మస్తాన్‌బీ కోరారు. బస్ యాత్ర ఈనెల 6వ తేదీ ఉదయం కనిగిరి చేరుతుందన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో శుక్రవారం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. దేశంలో మహిళలపై దౌర్జన్యాలు, లైంగికదాడులు అధికమవుతున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని నిలువరించాలన్నారు. సయ్యద్ రమీజా, వి.అంజలి పాల్గొన్నారు.

110 మందికి వైద్య పరీక్షలు


కొండారెడ్డిపల్లిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రతాపురెడ్డి

హనుమంతునిపాడు: ఇంటింటికీ ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవల కార్యక్రమంలో భాగంగా కొండారెడ్డిపల్లిలో శుక్రవారం 110 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. డాక్టర్ ప్రతాపురెడ్డి వైద్య సిబ్బంది, 104 వాహన వైద్య సిబ్బంది షేక్ మస్తాన్, డేవిడ్, ఎన్ఎం, ఎంఎల్ హెచ్‌పీ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

క్రీడలతో ఐకమత్యం


క్రీడలను ప్రారంభిస్తున్న కదిరి పార్థసారథి

సీఎస్‌పురం (పామూరు): క్రీడలు శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసంతో పాటు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని కదిరి బాబూరావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారది అన్నారు. శుక్రవారం శీలంవారిపల్లెలోని కదిరి బాబూరావు వ్యవసాయ, ఉద్యాన కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ క్రీడా పోటీలను ప్రారంభించారు. వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ సున్నా త్రిమూర్తులు, ఉద్యానకళాశాల డీన్ డాక్టర్ పి. వీరన్నగౌడ్, పీడీలు బండారు రవీంద్రబాబు, బి.మౌనిక పాల్గొన్నారు.

ఇ- క్రాప్‌లో నమోదు చేయించుకోండి


మాట్లాడుతున్న అధికారులు

పీసీపల్లి: పంటలు వేసే ప్రతి రైతు ఇ- క్రాప్ నమోదు చేయించుకోవాలని ఏడీఏ వెంకటస్వామి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని పెదఅలవలపాడు ఆర్‌బీకే పరిధిలోని రైతులకు వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వర్షాలు సరిగా పడకపోవడం వలన పంట కాలం తక్కువ రోజులు పండే విత్తనాలు వేయాలన్నారు. వ్యవసాయాధికారులు సలహాలు సూచనలు పాటించాలన్నారు.

202 మందికి నేత్ర పరీక్షలు

ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడులోని రెండో సచివాలయం పరిధిలో శుక్రవారం వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి వైద్య నిపుణులు మురళీకృష్ణారెడ్డి 60 ఏళ్లు దాటిన 202 మంది వృద్ధులకు ఈ పరీక్షలు జరిపారు. ఈ నెల 8న మూడో సచివాలయ పరిధిలోని అంబేద్కర్ ఆడిటోరియం వద్ద కంటి పరీక్షలు జరపనున్నట్లు తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పీ స్వాతి, ఆరోగ్య కార్యకర్తలు అల్తాఫ్, గోవిందమ్మ పాల్గొన్నారు.

స్త్రీ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


కనిగిరి: పోషకాహార కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, పక్కన చైర్మన్, ఎంపీపీ

కనిగిరి రూరల్: మహిళా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో శుక్రవారం వైఎస్సార్ సంపూర్ణ పోషకాహార కిట్ల పంపిణీ కార్యక్రమం సీడీపీఓ సరోజని అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ స్త్రీ, శిశు సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ వహించి అంగన్ వాడీ కేంద్రాల్లోని గర్భిణులు, బాలింతలకు పోషకాహార కిట్లను నేరుగా అందించే చర్య చేపట్టినట్లు తెలిపారు. రక్తహీనత రాకుండా గర్భిణులు, బాలింతలు ప్రభుత్వం అందించే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ సృజన మాట్లాడుతూ పిల్లలకు తల్లి పాలు ఎంతో శ్రేష్టమన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, దేవకి సత్యవతి, శ్రీ రాం సతీష్, దేవరాజ్, అబ్రహం లింకన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, సిరుప వెంకట గోవర్ధన్ రెడ్డి, మాలీ యాదవ్, చెరుకూరి చిన కాశయ్య, మన్సూర్, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు పార్వతి, జరీనా, పద్మజ, సుమతి, మల్లే శ్వరి, ధనలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పామూరు: తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యదాయకమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఎంవీఎస్ పార్వతి, గోళ్ల పద్మజ అన్నారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం శుక్రవారం రావిగుంటపల్లెతో పాటు పలు గ్రామాల్లో నిర్వహించారు. అవగాహన కార్యక్రమం నిర్వహించి అనంతరం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. కాన్పు అయిన వెంటనే ముర్రుపాలు తాగించడంతో పాటు పిల్లలకు కనీసం 6 నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలన్నారు. పి.వెంకటరెడ్డి, డి.సత్యనారాయణ, మంజుల, అన్నపూర్ణమ్మ, సుహాసిని, యంఎస్‌కే మోబిన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.


కాకుటూరులో కిట్లు పంపిణీ చేస్తున్న సూపర్‌వైజర్ అనిత, హెచ్‌ఎం సుకన్య


రావిగుంటపల్లెలో అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ పార్వతి

కందుకూరు రూరల్: మండలంలోని కోవూరు సచివాలయ పరిధిలోని ఐదు అంగన్‌వాడీ కేంద్రాల్లోని గర్భిణులకు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను సర్పంచ్ ఆవుల మాధవరావు చేతులు మీదుగా పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గతంలో ఎన్నడులేని విధంగా ప్రభుత్వం పోషక విలువలున్న ఆహార పదార్థాలు ఇస్తున్నామన్నారు. ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్ ద్వారా తల్లుల ఫొటో తీసు సరుకులు ఇంటి వద్దకే చేరుస్తామన్నారు.


కోవూరులో సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్, సూపర్‌వైజర్

వలేటివారిపాలెం: తల్లి పాలు బిడ్డకు శ్రేష్టమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునీత అన్నారు. కాకుటూరులోని అంగన్‌వాడీ సెంటర్లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కాకుటూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుకన్య అధ్యక్షతన నిర్వహించారు. తల్లిపాలు బిడ్డకు సులభంగా జీర్ణం అవుతాయన్నారు. అనంతరం వైఎస్సార్ సంపూర్ణ కిట్లు తల్లులకు అందజేశారు. ఏఎన్ఎం అనిత పాల్గొన్నారు.

జగనన్న సురక్ష చారిత్రాత్మక ఘట్టం



జగనన్న సురక్ష స్టిక్కర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: జగనన్న సురక్ష కార్యక్రమం ఒక చారిత్రాత్మక ఘట్టం అని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 1.46 కోట్ల మంది వివిధ రకాల పత్రాలను పొందారన్నారు.

కనిగిరి నియోజకవర్గంలో..

నియోజకవర్గంలో ఆరు మండలాల్లో, ఒక మున్సిపాలిటీలో జగనన్న సురక్ష పథకంలో భాగంగా 83,088 గృహాలను వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గృహ సారథులు సర్వే చేసినట్లు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ చెప్పారు. మొత్తం 105 క్యాంపులు నిర్వహించగా, 50,611 మంది దరఖాస్తు చేసుకోగా.. 49,541 మందికి పత్రాలు మంజూరు చేసినట్లు చెప్పారు.

అసత్య వార్తలు సరికాదు

మీడియా ముసుగులో కొందరు వ్యక్తులు అసత్య కథనాలు రాస్తూ బురద జల్లుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మండిపడ్డారు. తమ పార్టీ కార్యకర్తలు, తమ పార్టీ నాయకులను కలిస్తే అదేదో తప్పు జరిగినట్లు ఓ (పీడీఎఫ్) పత్రికలో ఇష్టాను రీతిగా కథనాలు రాయడంపై తీవ్రంగా మండిపడ్డారు. దురుద్దేశ్యంతో వార్తలు రాసి.. వాటిని సోషల్ మీడియా గ్రూపుల్లో పెడితే సంబంధిత వ్యక్తులపై, సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బుర్రా వెంటే మేము: ఎంపీపీ, చైర్మన్

సొంత పనులపై ఎమ్మెల్యే బుర్రా సూచనలతోనే తాను మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డిని కలిశానని, అయితే దాన్ని కొన్ని పత్రికలు తాను ఎమ్మెల్యేపై తిరుగుబాటు చేసినట్లు ప్రచురించడాన్ని ఎంపీపీ దంతులూరి ప్రకాశం తీవ్రంగా ఖండించారు. సదరు పత్రిక యాజమాన్యంకు నోటీసులు ఇస్తానన్నారు. తనను పిలిచి రెండో పేరు చర్చ లేకుండా ఎంపీపీగా చేసిన బుర్రా మధుసూదన్ యాదవ్‌కు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే పట్ల అసంతృప్తిగా ఉన్నట్లు ఓ పత్రికలో వచ్చిన కథనం పై తీవ్రంగా ధ్వజమెత్తారు. ముస్లిం మైనార్టీ అయిన తనను చైర్మన్ చేసేందుకు ఎన్ని అడ్డంకులు వచ్చిన తట్టుకుని, ఎదురొడ్డి మున్సిపల్ చైర్మన్‌గా చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఎంసీ సభ్యుడు డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ సాల్మన్, వైస్ చైర్మన్ మాణిక్యరావు, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు రంగనాయకుల రెడ్డి, సంగు సుబ్బారెడ్డి, బొర్రారెడ్డి, యక్కంటి శ్రీను, రాష్ట్ర డైరెక్టర్ పెన్నా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ జిలాని, తమ్మినేని సుజాత, జేసీఎస్ కన్వీనర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, అట్లా రామచంద్రారెడ్డి, కోఆప్షన్ సభ్యులు రహీం, లింకన్, చింత శ్రీను, ఖాజ, కౌన్సిలర్లు రామనబోయిన శ్రీను, దాసరి మురళీ, శ్రీ రామ సతీష్, మీరావలి, తిరుపతయ్య, అరుణోదర్, శ్రీ హరిరెడ్డి, సిద్దారెడ్డి, కంటు గురవయ్య, మన్సూర్, భవనం కృష్ణారెడ్డి, గురు ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం జగనన్న సురక్ష కరపత్రాన్ని విడుదల చేశారు.

కొండపి నియోజకవర్గంలో అభివృద్ధికి పెద్దపీట

● వరికూటి అశోక్‌బాబు

కొండపి: నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పెట్టపీట వేసిందని కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. జరుగుమల్లి మండలం ఎడ్లూరుపాడు గ్రామంలో నియోజకవర్గ ప్రత్యేక నిధులు రూ.5 లక్షలతో నిర్మిస్తున్న కల్వర్టును శుక్రవారం అశోక్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్న విజయ ఢంకా మోగించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ-2 సీహెచ్ శ్రీలత శ్రీనివాసరావు, నాయకులు సీహెచ్ సురేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.


కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అశోక్‌బాబు

ఐదుగురు జూదరులు అరెస్టు

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండలం దావగూడూరు గ్రామ శివారులో పేకాట శిబిరం పై సెబ్ అధికారులు శుక్రవారం దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రూ.8,680 స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ ఎస్సై దయాకర్ తెలిపారు. నిందితులతోపాటు నగదును జరుగుమల్లి పోలీస్‌స్టేషన్లో అప్పగించినట్లు చెప్పారు.

నలుగురు జూదరుల అరెస్ట్

గుడ్లూరు: పేకాట స్థావరంపై దాడిచేసి నలుగురిని పోలీసులు అరెస్ట్ చేసిన సంఘటన మండలంలోని పూరేటిపల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. వివరాల ప్రకారం పూరేటిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో పేకాట ఆడుతున్నారని సమాచారం అందుకున్న ఎస్సై ప్రసాదరెడ్డి తన సిబ్బందితో దాడి చేసి నిందితుల వద్ద రూ.9300 నగదును స్వాధీనం చేసుకున్నారు. వారిని కందుకూరు కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు.

అమూల్ పాల కేంద్రాలతో పాడి రైతులకు లాభం

● పశుసంవర్ధకశాఖ జేడీ బేబిరాణి

సింగరాయకొండ: జగనన్న పాలవెల్లువ పథకం కింద అమూల్ కేంద్రాలకు పాలు పోస్తున్న పాడి రైతులకు గతంలో కంటే అదనపు ఆదాయం వస్తుండటంతో ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ బేబిరాణి పేర్కొన్నారు. మండలంలోని కలికవాయ గ్రామంలో అమూల్ పాల కేంద్రాన్ని శుక్రవారం రాత్రి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్ బేబిరాణి మాట్లాడుతూ.. పాడి రైతులకు సబ్సిడీపై అందిస్తున్న సమీకృత దాణా వల్ల పాల దిగుబడి పెరుగుతోందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పాడి రైతులకు అందిస్తున్న పలు పథకాల గురించి వివరించి, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని చెప్పారు. డాక్టర్ హాజరత్తయ్య, మౌలమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.


అమూల్ పాల కేంద్రాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ బేబిరాణి

తెగుళ్లపై మిరప రైతులు జాగ్రత్తగా ఉండాలి

మర్రిపూడి: మిరప పంటను ఆశించే తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలని ఉద్యానవన శాఖాధికారి డి.సంధ్య సూచించారు. మండలంలోని కెల్లంపల్లి, పన్నూరు గ్రామాల్లో మిరప నారుమడులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు పంట సాగుచేసే ముందు విత్తనశుద్ధి చేసుకోవాలన్నారు. సెంటు నారుమడికి 80 గ్రాముల గుళికలు వేసుకోవడంవల్ల రసం పీల్చేపురుగు నివారించవచ్చన్నారు. ఎప్పటికప్పుడు నారు పరిశీలించి పురుగు ఉధృతిని నివారించాలన్నారు. పురుగు ఉధృతంగా ఉంటే మొదట వేప నూనె కానీ, వేప సంబంధిత పురుగు మందు కానీ పిచికారి చేయాలని చెప్పారు. 9వ రోజు నుంచి 15వ రోజు వరకు కాపర్ ఆక్సిక్లోరైడ్ మూడు గ్రాములను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. పన్నూరు గ్రామం వద్ద నారులో ముడతను గమనించి, దానిని ప్రధాన పొలంలోకి తీసుకురావద్దని సూచించారు. కెల్లంపల్లిలో మిరపలో సూక్ష్మ పోషకలోపం ఉన్నట్లు గుర్తించి నివారణ చర్యలను రైతులకు వివరించారు.


కెల్లంపల్లిలో రైతులతో మాట్లాడుతున్న ఉద్యానాధికారి సంధ్య

వాహనం ఢీకొని తండ్రి, కుమారులకు గాయాలు

పామూరు: టాటాఏస్ వాహనం ఢీకొని ముగ్గురికి గాయాలైన ఘటన శుక్రవారం మండలంలోని గోపాలపురం ఎస్సీ కాలనీ వద్ద 565 జాతీయ రహదారి పక్కన చోటు చేసుకుంది. గోపాలపురం గ్రామానికి చెందిన కుర్రా హాజరత్ తన ఇరువురు కుమారులను బండిపై ఎక్కించుకుని జాతీయ రహదారి పక్కన గల మటన్ దుకాణం వద్ద నిలబడి ఉన్నాడు. ఈ క్రమంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన టాటాఏస్ వాహనం మోటార్ బైక్‌ను ఢీకొట్టడంతో కుర్రా హాజరత్ చేయి విరిగింది. అతని పెద్దకుమారుడైన అజీల్‌కు తలకు, ఛాతీకి గాయాలయ్యాయి. చిన్నకుమారుడు హనీఫ్ తలకు తీవ్ర గాయాలై రక్తస్రావం జరిగింది. క్షతగాత్రులను స్థానిక వైద్యశాలకు, అనంతరం ఒంగోలు తరలించగా చికిత్స పొందుతున్నారు.


ప్రమాదానికి కారణమైన టాటాఏస్ వాహనం


క్షతగాత్రుడు హనీఫ్


అజీల్

ఓటరు సర్వేపై అప్రమత్తంగా ఉండాలి


పొన్నలూరులో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

● వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు
● ఓటరు సర్వేపై బీఎల్‌ఓలు, నాయకులకు అవగాహన

పొన్నలూరు: గ్రామాల్లో ఓటరు సర్వేపై బీఎల్‌ఓలు, వైఎస్సార్ సీపీ నాయకులు అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. పొన్నలూరులో శుక్రవారం ఓటరు సర్వేపై బీఎల్‌ఏలు, వైఎస్సార్ సీపీ శ్రేణులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ.. అన్ని పోలింగ్ బూత్‌ల పరిధిలోని బీఎల్‌ఓలు ఓటరు సర్వే ముగిసే వరకు అప్రమత్తంగా ఉండి దొంగ ఓట్లను గుర్తించాలన్నారు. గతంలో అధికారాన్ని ఉపయోగించుకుని టీడీపీ నాయకులు కొండపి నియోజకవర్గంలో చేర్పించిన దొంగ ఓట్లు ప్రస్తుత సర్వేలో బయట పడుతున్నాయన్నారు. కొండపి నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాలో వివాహమై పలు గ్రామాలు, ఇతర ప్రాంతాల్లో ఉంటున్న మహిళలు, మరణించిన వారు, గ్రీన్ కార్డు ఉండి విదేశాల్లో ఉంటున్న వారివి 10 వేల ఓట్లు ఉన్నాయన్నారు. ఇలాంటి ఓట్ల కారణంగా పోలింగ్ సమయంలో వివాదాలు తలెత్తుతున్నాయన్నారు. బీఎల్‌ఓలు కూడా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటరు సర్వేను సక్రమంగా చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వంలో టీడీపీ నాయకులు సూరారెడ్డిపాలెం, తూర్పు నాయుడు పాలెంతో పాటు పలు గ్రామాల్లో పదుల సంఖ్యలో దొంగ ఓట్లు చేర్పించిన విషయం సర్వేలో బయటపడిందని చెప్పారు. దొంగ ఓట్లను ఆధారాలతో సహా బయటపెట్టి తొలగించేలా బీఎల్‌ఓలకు ఫిర్యాదు చేయాలని పార్టీ బీఎల్‌ఓలకు సూచించారు. అన్ని పోలింగ్ బూత్‌ల పరిధిలో బీఎల్‌ఏలు, వైఎస్సార్ సీపీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి అర్హత కలిగిన కొత్త ఓటర్లను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, నవులూరి మధు, దాసరి రవి, మన్నెం రవణయ్య, నవులూరి ప్రసాద్, కాటూరి రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు పిల్లలకు శ్రేష్టం

సింగరాయకొండ: శిశువు పుట్టిన వెంటనే తల్లిపాలు తాగిస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ షేక్ రిజ్వానా తెలిపారు. మండలంలోని శానంపూడి, సోమరాజుపల్లి పంచాయతీ టీపీ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. శానంపూడి ఎంపీటీసీ సభ్యుడు ఆదిపోగు సుమతి చేతుల మీదుగా గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. టీపీ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఏఎంసీ మాజీ చైర్మన్ రాపూరి ప్రభావతి రేషన్ కిట్లు అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదిపోగు మాలకొండయ్య, పంతగాని వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండపి: జరుగుమల్లి మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.లక్ష్మీ నరసింహం పౌష్టికాహారం గురించి వివరించారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య జాగ్రత్తలు తెలియజేశారు.


శానంపూడిలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు సుమతి

ఎమ్మెల్యే బుర్రాకు సత్కారం

కనిగిరి రూరల్: వెలిగండ్ల మండలం పి. నాగులవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాలను మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌ను పలువురు నేతలు శుక్రవారం సన్మానించారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో వెలిగండ్ల మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యేను కలిశారు. మారుమూల ప్రాంతమైన పి. నాగులవరానికి చెందిన ఉన్నత పాఠశాలను జూనియర్ కళాశాల అప్‌గ్రేడ్ చేయించినందుకు ఎమ్మెల్యే బుర్రాకు కృతజ్ఞతలు తెలిపి, స్వీట్లు తినిపించారు. కాలేజీ ఏర్పాటుతో మూరు మూల గ్రామాల్లోని విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వచ్చినట్లైందన్నారు. మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతి రెడ్డి, ఏపీ ఎంసీ సభ్యుడు డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ, నాగూర్ యాదవ్, దమ్ము కేశవులు, పొల్లా సుబ్రహ్మణ్యం, చెన్న కృష్ణా, కాకర్ల వెంకటేశ్వర్లు, గజ్జల వెంకటరెడ్డి, కొప్పనబోయిన వెంకట్రామయ్య, గురుబ్రహ్మం, అంకిరెడ్డి, నారాయణ రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ముక్కు వేణుగోపాల్‌రెడ్డి, కీసర రవి, కీసరి వెంకటరెడ్డి, నాయుడు, డేవిడ్, ఇమ్మానియేలు, ఏసు, ఏలికా నారాయణ గంజి రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే బుర్రాను సన్మానిస్తున్న వెలిగండ్ల నాయకులు

తాటాకుపాలెంలో కాఫీ విత్ గృహసారథి


తాటాకులపాలెంలో ప్రజలతో మాట్లాడుతున్న అశోక్‌బాబు

కొండపి: మండలంలోని చినకండ్లగుంట పంచాయతీ తాటాకుపాలెం గ్రామంలో కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు శుక్రవారం కాఫీ విత్ గృహసారథి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహసారథి వెల్లంపల్లి సుజాత కుటుంబ సంక్షమం గురించి తెలుసుకున్నారు. వలంటీర్ల సహకారంతో గ్రామస్తుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని గృహసారథులకు సూచించారు. అనంతరం పలు సమస్యలను ఎస్సీ కాలనీ వాసులు వివరించగా అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అశోక్‌బాబు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, గ్రామ సర్పంచ్ ఎస్‌కే వన్నూరు, నాయకులు పోకూరి కోటేశ్వర రావు, ఎం.ఓబులరెడ్డి, ఎన్.మాదవరెడ్డి, శివారెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.